క్లుప్తంగా

హోలీ..ఆనందాల కేళి



బెల్లంకొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. బెల్లంకొండ, న్యూ చిట్యాల, పాపాయపాలెం, చంద్రాజుపాలెం, మన్నెసుల్తాన్‌పాలెం, రామాంజనేయపురం, వెంకటాయపాలెం గ్రామాల్లో హోలీ వేడుకలు నిర్వహించారు. తీన్‌మార్ డప్పుల నడుమ మహిళలు రంగులు చల్లుకుంటూ, యువత డాన్సులు వేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రీడా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి



అచ్చంపేట: గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనయుడు నంబూరు కల్యాణ చక్రవర్తి అన్నారు. హోలి పండుగను పురస్కరించుకుని గింజుపల్లిలో జరుగుతున్న బంజార క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ సోమవారం జరిగాయి. విజేతకు కల్యాణ చక్రవర్తి కప్ అందజేశారు. ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఎంపీటీసీ స్వర్ణమ్మ రమేష్ నాయక్, క్రికెట్ క్రీడాకారుడు గోపి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగమ్మతల్లి నెల తిరునాళ్ల



అచ్చంపేట: మండలంలోని ఓర్వకల్లులో స్వయంభుగా వెలసిన గంగాదేవి పేరంటాళమ్మ నెల తిరునాళ్ల మహోత్సవాలు సోమవారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి రోజు అమ్మవారికి తిరునాళ్ల నిర్వహించి, మరుసటి నెలలో పౌర్ణమినాడు నెల తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, అభిషేకాలు, అష్టోత్తర శత నామార్చనలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి, తల నీలాలకు, వస్త్రాల విక్రయానికి, ప్రసాదానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అచ్చంపేట సీఐ షేక్ కరిముల్లాషా వలి ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైభవంగా కాళికామాత ప్రతిష్ఠోత్సవం



అమరావతి: మండల పరిధిలోని లింగాపురం ఓంకారేశ్వరి పీఠంలో సోమవారం కాళికా మాత, కాలభైరవ స్వామి వారాహిత మాత నరసింహస్వామి, లక్ష్మీదేవి ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకురాలు నంబూరు వసంతకుమారి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణ వేడుకలు



శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న వీరబ్రహ్మేంద్ర విజ్ఞాన సేవాశ్రమం నందు వార్షిక సప్తాహములలో భాగంగా వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ కల్యాణ వేడుకలు సోమవారంతో ముగిసినట్లు వీరబ్రహ్మేంద్ర విజ్ఞాన ఆశ్రమ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. వేదపండితులు పుసపాటి నాగేశ్వరరావు, వీరభద్రచారి వేద మంత్రాల నడుమ వైభవంగా స్వామి కల్యాణ వేడుకలతో పాటు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేసు మల్లికార్జునరావు, సత్యనారాయణ, తెలంగాణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని కొనసాగిద్దాం .. ఆశీర్వదించండి



గండ్లూరులో మంత్రి అంబటి రాంబాబును సత్కరిస్తున్న బొడ్డు వెంకటేష్



దోభీఘాట్‌లో మంత్రి అంబటి రాంబాబుకు హారతి పడుతున్న మహిళ

- గండ్లూరు గ్రామంలో రూ.5.16 కోట్ల లబ్ధి
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చేసుకొని నాలుగున్నరేళ్ల పాటు కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా పరిపాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొసారి ఆశీర్వదించి, అభివృద్ధిని కొనసాగించే అవకాశం ఇవ్వాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. సత్తెనపల్లి పట్టణం నుంచి మండల పరిధిలోని గండ్లూరు గ్రామం వరకు సోమవారం బుల్లెట్ పై ద్విచక్ర వాహన యాత్ర సాగింది. మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు ఆధ్వర్యంలో వాహనాలపై గండ్లూరు గ్రామం వరకు జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గండ్లూరు చిన్న గ్రామమే అయినా రూ. 5.16 కోట్ల సంక్షేమ, అభివృద్ధిని అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గండ్లూరు అభివృద్ధిలో భాగస్వాములైన సర్పంచ్ బొడ్డు వెంకట రమణమ్మను, వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డు వెంకటేష్, స్థానికులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, నియోజకవర్గ పరిశీలకుడు పడాల శివారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చిట్టా విజయభాస్కరరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివనారాయణ, పార్టీ నాయకులు బొడ్డు నరసింహరావు, గణపవరపు వినాయకుడు, ఎస్టీ మాబుసైదా, షేక్ లాల్‌బీ, గొట్టి ముక్కల భూపతిరావు, గణప వరపు పరమేశ్వరరావు, అచ్చి శ్రీనివాసరావు, షేక్ మస్తాన్‌వలి, వాలే శివనాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి

పట్టణంలోని 28వ వార్డు దోభీ ఘాట్‌లోని గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గంగమ్మ తల్లి ఆలయాన్ని సోమవారం సందర్శించి, అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రానున్న ఏడాది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీకి ఇటీవల రూ.3 లక్షలు సాయం అందించినట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని వనరులు కల్పిస్తామన్నారు. ముందుగా స్థానిక రజక సంఘ నాయకులు మంత్రి అంబటి రాంబాబుకి ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతి పట్టి స్వాగతించారు. ఘనంగా సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, 28వ వార్డు కౌన్సిలర్ షేక్ తాహేరున్నీసా గని, విప్పర్ల పాండు రంగారావు, సత్తెనపల్లి బసవయ్య, నల్లగట్ల సాంబయ్య, యోగేశ్వర రావు, వెంకయ్య, పణిదరపు గిరి, చామర్తి శ్రీను, మందడపు సాయి, నాయకులు, కౌన్సిలర్లు ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో జోరుగా చేరికలు



టీడీపీ నేత మాగంటికి పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే నంబూరు



వైఎస్సార్‌సీపీలో చేరిన 88 త్యాళ్లూరు, గుడిపాడు టీడీపీ కార్యకర్తలు

అచ్చంపేట: కొండూరు గ్రామానికి చెందిన టీడీపీ నేత మాగంటి ఆంజనేయులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిందరికి అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చినా నిర్భయంగా తనవద్దకు రావచ్చని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండూరు సర్పంచ్ రామాంజనేయులు, బీసీ నాయకులు చొప్పరపు రామయ్య, రంగా, మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వార్డు మెంబరు కాటంరాజు చేరిక

అమరావతి: మండల కేంద్రమైన అమరావతి గ్రామ పంచాయతీ 9వ వార్డు మెంబరు నల్లగొర్ల కాటం రాజు ఆదివారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ నాయకురాలు నంబూరు వసంత కుమారి కర్లపూడిలో కాటంరాజుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వీరరాఘవయ్య, నంబూరు బాబురావు, ఆలా లక్ష్మీనారాయణ, రోశి బాబు తదితరులు పాల్గొన్నారు.

88త్యాళ్లూరు, గుడిపాడు టీడీపీ కార్యకర్తల చేరిక

క్రోసూరు: మండలంలోని 88త్యాళ్లూరు, గుడిపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు పల్లె నరసింహ, చలవ వెంకటరమణ తదితరులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు పాల్గొన్నారు.

ఎండ్రాయి, నరుకుళ్ళపాడులో ప్రచారం

అమరావతి: మండల పరిధిలోని ఎండ్రాయి, నరుకుళ్లపాడు గ్రామాల్లో సోమవారం నియోజవర్గ వైఎస్సార్ సీపీ నాయకురాలు నంబూరు వసంత కుమారి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీలతో పాటు మెయిన్ బజార్‌లో ఇంటింటికి తిరిగారు. ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంత రావు, ఎండ్రాయి సర్పంచ్ నాయుడు రాంబాబు, నరుకుళ్ళపాడు ఉప సర్పంచ్ నల్లిబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టొద్దు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమరావతి: పెదకూరపాడు నియోజకవర్గంలోని ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు చిచ్చు పెట్టి లబ్ధి పొందాలనుకోవటం దుర్మార్గమని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ హష్మీ అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ధరణికోటలో పట్టపగలు వైఎస్సార్ సీపీ కార్యాలయానికి నిప్పు పెట్టినవారు తెలుగుదేశం కార్యకర్తలన్న వాస్తవాన్ని టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తెలుసుకోవాలన్నారు. ఆయన నియోజకవర్గంలో అడుగుపెట్టిన రోజే ఇలాంటి విధ్వంసానికి పాల్పడితే ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు భయ పడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గ్రామాల్లో తగాదాలను ప్రోత్సహించలేదనే వాస్తవాన్ని నియోజకవర్గంలోని టీడీపీ నాయకులే ఒప్పుకుంటున్నారని చెప్పారు. కొండవీటి కోటేశ్వరరావు మాట్లాడుతూ..ధరణికోటలో అందరూ అన్నదమ్ముల్లా జీవిస్తామని అటువంటి గ్రామంలో పట్టపగలే పార్టీ ఆఫీసు తగులబెడితే ప్రత్యక్ష సాక్షులు గుర్తించి, పోలీసులకు అప్పగించినది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. అది చాలదన్నట్లు తమపైనే నిందలు వేయడం సరి కాదని హితవు పలికారు. ఇప్పటికైన ఇలాంటి చౌక బారు ఆరోపణలు మానుకుని తగదాలను ప్రోత్సహించకుండా హుందాగ వ్యవహరించాలన్నారు. మండల జేసీఎస్ అధ్యక్షుడు నాయుడు రాంబాబు, మండల ఎస్సీ సెల్ నాయకుడు పలుకూరి రోశిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు వీర రాఘవయ్య, ఆలా లక్ష్మీనారాయణ, ఆలపాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమిని ఓడించాలి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్

సత్తెనపల్లి: ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలుగా ద్రోహం చేసిన బీజేపీని దానిని బలపరుస్తున్న టీడీపీ, జనసేన పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని, విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 'ఇండియా' వేదికను బలపరచాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పుతుంబాక భవన్ సోమవారం జరిగిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై, మాట్లాడారు. సమావేశానికి పార్టీ నాయకురాలు గద్దె ఉమాశ్రీ అధ్యక్షత వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన ఎన్డీఏ కూటమి సభలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర అభివృద్ధిని ప్రభావితం చేసే రాజధాని, పోలవరం నిధులు, ప్రత్యేక హోదా, విభజన చట్టంలో హామీలు, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. బీజేపీని దానిని బలపరుస్తున్న టీడీపీ, జనసేన పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, కమిటీ సభ్యులు అనుముల వీరబ్రహ్మం, ఎం.హరిపోతురాజు, జడ రాజకుమార్, పి.ప్రభాకర్, షేక్.సైదులు, షేక్ మస్తాన్వలి, ఎ.ప్రసాద్ రావు ఉన్నారు.

ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు: మండలంలోని దేచవరంలో ఆదర్శపాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ప్రిన్సిపల్ కె.వేళాంగిణి మేరీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఒక్కో గ్రూపునకు 40 చొప్పున 160 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు, బీసీ, ఓసీ విద్యార్థులు రూ.200లు ఫీజు చెల్లించాలని, మార్చి 28 నుంచి మే 22వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఏపీఎంస్, ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఆదర్శపాఠశాలలో సంప్రదించవచ్చన్నారు.

అనుమతులు తప్పనిసరి

ముప్పాళ్ల: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా రాజకీయ పార్టీలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించాలనుకుంటే ముందస్తుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనుమత తప్పనిసరిగా తీసుకోవాలని మండల నోడల్ ఆఫీసర్ ఎస్.సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యాలయాలు ఏర్పాటుకు, వాహనం ద్వారా ప్రచారానికి సత్తెనపల్లిలోని తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటర్‌లో సంబంధిత పత్రాలు సమర్పించి, దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహించడం ఎన్నికల కోడ్‌కు విరుద్ధమని చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని తెలిపారు.

నేడు కుంకలగుంటలో ఎన్నికల ప్రచార సభ

నకరికల్లు: మండలంలోని కుంకలగుంట గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని సత్తెనపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి పాల్గొననున్నారు. కుంకలగుంట గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.48 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం పథకాలు అందించడంతో.. ప్రారంభ సభకు ప్రాధాన్యం సంతరించుకుంది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి సోమవారం పిలుపు నిచ్చారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

చిలకలూరిపేట: మండలంలోని రాజాపేటలో ఉన్న ఏపీ గురుకుల విద్యాలయంలో ఐదో తరగతిలో 80 సీట్లతో పాటు 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్.సుబ్రమణ్యం తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 31తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్లు 9391005515, 9391005813 లకు సంప్రదించాలన్నారు.

జాతీయ జూనియర్ సెపక్‌తక్రా పోటీలకు విద్యార్థి ఎంపిక



నరసరావుపేట రూరల్: జేఎన్‌టీయూఎన్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎస్.మణికంఠ జాతీయ స్థాయి జూనియర్ సెపక్ తక్రార పోటీలకు ఎంపికై నట్టు కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జీపీ రాజు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుంచి కర్ణాటక రాష్ట్రంలోని దావణగెరెలో నిర్వహిస్తున్న 27వ ఆల్ ఇండియా జూనియర్ నేషనల్ సెపక్‌తక్రా మెన్ చాంపియన్ సిప్–24 పోటీలకు మణికంఠ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మణికంఠను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వైఎస్ కిశోర్‌బాబు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

ప్రకటించిన పార్టీ కేంద్ర కార్యాలయం



నరసరావుపేట: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలోని గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గాల్లోని పలు మండలాలకు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పెదకూరపాడు నియోజకవర్గంలో మండలాల వారీగా..

- అమరావతి: ఎస్‌సీసెల్ అధ్యక్షుడిగా బంకా ప్రకాశరావు, బీసీ సెల్ అధ్యక్షుడిగా నల్లిబోయిన శ్రీనివాసరావు, మహిళా విభాగ అధ్యక్షురాలిగా నందిగామ రమాదేవి, మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ సైదావలి నియమితులయ్యారు.
- అచ్చంపేట: ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా శిఖా తిమోతి, బీసీ సెల్ అధ్యక్షుడిగా గంజిబోయిన రామచంద్రరావు, మహిళా విభాగ అధ్యక్షురాలిగా గ్రంధి లక్ష్మి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ జాని బాష నియమితులయ్యారు.
- బెల్లంకొండ : ఎస్‌సీసెల్ అధ్యక్షుడిగా చావలి పెద వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడిగా గమిడి కోటి నాగయ్య, మహిళా విభాగ అధ్యక్షురాలిగా బుతుకూరి శారదావాణి, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా గుర్రాల షేక్ కరిముల్లా నియమితులయ్యారు.
- క్రోసూరు: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా చిలకా దాసయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా పోతురాజు గురుస్వామి, మహిళా విభాగ అధ్యక్షురాలిగా భూక్య కామేశ్వరీభాయి, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా సయ్యద్ సైదా నియమితులయ్యారు.

పెదకూరపాడు: ఎస్‌సీసెల్ అధ్యక్షుడిగా కోడెల రామారావు, బీసీ సెల్ అధ్యక్షుడిగా యామర్తి మస్తాన్‌రావు, మహిళా విభాగ అధ్యక్షురాలిగా అల్లం ఇన్నమ్మ, మైనార్టీసెల్ అధ్యక్షుడిగా పఠాన్ యూసఫ్‌ఖాన్ నియమితులయ్యారు.

సత్తెనపల్లి నియోజకవర్గంలో..

- రాజుపాలెం: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా బూదాటి సీతారామయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా గౌతుకట్ల గురవయ్య, మహిళా విభాగ అధ్యక్షురాలిగా షేక్ సిలార్‌బీ, మైనార్టీసెల్ అధ్యక్షుడిగా షేక్ చింతచెట్టు సుభాని నియమితులయ్యారు.
- సత్తెనపల్లి: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా నందిగం యల్లమంద, బీసీ సెల్ అధ్యక్షుడిగా పోట్లూరి శ్రీను, మహిళా విభాగ అధ్యక్షురాలిగా సుంకారి ఇన్నమ్మ, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా షేక్ మాబుసుభాని నియమితులయ్యారు.
- సత్తెనపల్లి మున్సిపాలిటీ: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి కృపారావు, మైనార్టీసెల్ అధ్యక్షుడిగా షేక్ నాగూర్‌బాష నియమితులయ్యారు.
- ముప్పాళ్ల: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా చావా రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడిగా గంజి శ్రీనివాసరావు, మహిళా విభాగ అధ్యక్షులుగా బడ్డిగం సామ్రాజ్యం, మైనార్టీసెల్ అధ్యక్షుడిగా షేక్ జాని బాష నియమితులయ్యారు.
- నకరికల్లు: ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా వర్ల వెంకటరావు, బీసీ సెల్ అధ్యక్షుడిగా కోణంకి ఆదినారాయణ, మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ దావీదు నియమితులయ్యారు.

ముస్లిం పక్షపాతి సీఎం వైఎస్ జగన్

మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ అభ్యర్థి పి.అనిల్



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, వేదికపై మంత్రి అంబటి

రాజుపాలెం: ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి, ఉన్నతమైన ఉద్యోగాలతో ఆర్థిస్థితి మెరుగుపడేలా చేసిన గొప్ప నేత డాక్టర్ వైఎస్సార్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని ఇనిమెట్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయనతో పాటు నరసరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీల పక్షపాతి అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు చేరవేస్తూనే ముస్లింసోదరుల కోసం షాదీ తోఫా, దుల్హన్ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యమన్నారు. ముస్లింలకు 7 అసెంబ్లీ స్థానాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మహన్‌రెడ్డి కేటాయించినట్లు చెప్పారు. అధికారంలోకి వస్తే ముస్లింల ఓట్లు, 4 శాతం రిజర్వేషన్ తొలగిస్తామని తెలంగాణ బహిరంగ సభల్లో చెప్పిన బీజేపీతో చంద్రబాబు పొత్తు సిగ్గుచేటన్నారు. ముస్లిం మైనారిటీలు వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, సర్పంచ్ నూరా బాషా సైద్ హుస్సేన్, వైస్ ఎంపీపీ షేక్.మహబూబ్‌సుభాని, జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీత, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, పక్కాల సూరిబాబు, షేక్.శిలార్‌బి, మాజీ సర్పంచ్ మౌలాలి, షేక్.హిమాంవలి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌బాషా, అశ్విన్ యాదవ్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ షేక్.సైదా పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం గంగమ్మ తల్లి

- కోలాహలంగా గారపాడు తిరునాళ్ల
- మొక్కులు తీర్చుకున్న భక్తులు



గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంబూరు, ఎంపీ అభ్యర్థి అనిల్



పొంగళ్లు పొంగిస్తున్న మహిళలు

పెదకూరపాడు: కోర్కెలు తీర్చే తల్లి... చల్లగా చూడమ్మా గంగమ్మ తల్లి.. అని భక్తుల ఘోషతో గారపాడు గ్రామం మార్మోగింది. రాష్ట్ర నలుమూల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో గంగమ్మ తల్లి దేవాలయం కిటకిటలాడింది. మండలంలోని గంగమ్మ తల్లి తిరునాళ్ల సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కొరిన కోర్కెలు తీర్చే తల్లిగా.. నమ్మిన భక్తులకు అండగా ఉండే తల్లిగా గంగమ్మ తల్లిని భక్తులు పూజిస్తారు. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు పొంగళ్లు పొంగించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా దేవాలయం వద్దకు వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రభలతో తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

సుఖసంతోషాలతో ఉండాలి

నియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని నర్సరావుపేట వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి, శివాజి, క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్ బాష, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు షేక్‌మస్తాన్ షరీఫ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సుభాని, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న భూసమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం రెండవరోజు స్వామి సన్నిధిలో పండితులు పరుచూరి హనుమంతాచార్యులు, రామకృష్ణచార్యులు, సాయి తదితరులు సారథ్యంలో స్వామివారికి ధ్వజారోహణ, పంచమృత అభిషేకాలు, విశేష పూజలు వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి మూల విరాట్ విగ్రహాన్ని పూల దండలు నూతన వస్త్రాలతో అలంకరణ చేశారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారిని ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు, కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంలో మేళతాళాల నడుము ఘనంగా ఊరేగించినట్లు ఆలయ పూజారి డి.వి.మారుతీరామ చార్యులు తెలిపారు.